క్లుప్తంగా

సర్వేయర్ దీపికకు సన్మానం



సర్వేయర్ దీపికను సన్మానిస్తున్న సచివాలయ సిబ్బంది

ఎటపాక: స్థానిక గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న దీపికను మంగళవారం సన్మానించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు సచివాలయానికి బదిలీపై వెళుతున్న సందర్భంగా పలువురు ఆమెకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. పలువురు మాట్లాడుతూ దీపిక విశేష సేవలందించారని చెప్పారు. కోవిడ్ సమయంలోనూ ఆమె అంకిత భావంతో పనిచేశారన్నారు.అనంతరం దీపిక మాట్లాడుతూ తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు,కార్యదర్శి పద్మజ, వీఆర్వో రామ్మూర్తి, విద్యుత్‌శాఖ లైన్‌ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు, నక్కా నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్సిళ్ల పంపిణీ



విద్యార్థులకు పెన్సిళ్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు జాన్ విన్సెంట్

డుంబ్రిగుడ: మండలంలోని కించుమండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులకు మంగళవారం విన్సెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు జాన్‌విన్సెంట్ ఆధ్వర్యంలో 142 మంది విద్యార్థులకు పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూరిబాబు,అప్పలరాజు, బొబ్బిలి, వల్లి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి సత్కారం



బదిలీపై వెళుతున్న నగేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

డుంబ్రిగుడ: మండలంలోని కించుమండ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి బదిలీపై వెళ్తున్న నగేష్‌కు మంగళవారం కించుమండ పాఠశాల హెచ్‌ఎం మొస్య గెన్ను, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సత్కారించారు.నగేష్ గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొంది డుంబ్రిగుడ పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పలరాజు, బొబ్బిలి, కనకవతి,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న ఈఈ లీలాకృష్ణ

చింతపల్లిరూరల్: మండల కేంద్రం చింతపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ లీలాకృష్ణ తెలిపారు. చింతపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం బలపం పంచాయతీలో జల్‌జీవన్ మిషన్ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీఈఈ రుక్మంగరాజు, జేఈలు భగవంత్‌రావు,స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

నేడు బొడ్డపాడులో గడపగడపకు మనప్రభుత్వం

అనంతగిరి: మండలంలోని వాలసీ పంచాయతీ బొడ్డపాడులో బుధవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని సర్పంచ్ సన్యాసిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొంటారని చెప్పారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ

చింతూరు: నిరాహార దీక్ష ముగింపు సందర్భంగా నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం చింతూరులో ర్యాలీ నిర్వహించారు. రెండో రోజు దీక్షను ఐద్వా రాష్ట్ర నాయకురాలు రమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొడియం లక్ష్మణ్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, సీసం సురేష్, రంగమ్మ, వెంకటరమణ, దిలీప్, రాజేశ్వరి, విజయ పాల్గొన్నారు.

సేవలకు సలాం

నా పేరు లిమిక్క మాలతి. మాది ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయతీ సుజనపేట గ్రామం. నా ఆరోగ్యం బాగోలేక మూడు నెలల కిందట పాడేరు జిల్లా ఆస్పత్రిలో చేరాను. మూడు రోజుల పాటు ఆస్పత్రిలో ఉంటూ చికిత్స పొందాను. నాకు డబ్బులు చాలా అత్యవసరమయ్యాయి. 1వ తేదీన మా వలంటీర్ వంతాల జానకమ్మకు ఫోన్ చేసి నా పరిస్థితిని వివరించాను. గ్రామ వలంటీర్ బస్సులో 52కిలో మీటర్లు ప్రయాణించి పాడేరు జిల్లా ఆస్పత్రికి వచ్చి పింఛన్ డబ్బులు అందజేసింది. ఆమె మేలు ఎప్పటికీ మరువలేను. నా కుటుంబంలో ఒక కూతురిలా మా గ్రామ వలంటీర్ జానకమ్మ నిత్యం మాకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రభుత్వ సేవలు అందిస్తోంది



నా పేరు కీర్తి నందన్. మాది అనంతగిరి మండలం లక్ష్మీపురం గ్రామం. నాకు సికిల్ సెల్ ఎనీమియా ఉండడంతో మా తల్లిదండ్రులు జన్నీ సీతమ్మ, రామన్న ఈ ఏడాది జూన్ నెలలో నన్ను విశాఖపట్నం కేజీహెచ్‌లో చేర్పించారు. కేజీహెచ్‌లో చికిత్సలో పొందుతున్న సమయంలో మా గ్రామ వలంటీర్ నందుల సుమిత్ర ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి సుమారు 90కిలో మీటర్ల దూరం ప్రయాణించి నా దగ్గరకు వచ్చి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10వేల పింఛన్ సొమ్ము అందజేసింది. ఆస్పత్రిలో ఉన్న నాకు, మా తల్లిదండ్రులు వలంటీర్ ఇచ్చిన పింఛన్ సొమ్ము ఎంతో ఉపయోగపడింది.



- సైనికుల్లా పనిచేస్తున్న వలంటీర్లు
- కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా సేవలందిస్తున్నారంటూ ప్రశంసలు



చింతలవీధిలో కరోనాతో మృతి చెందిన మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామ వలంటీర్లు (ఫైల్)

పాడేరు రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఎందరో పేదలకు, ఆపన్నులకు వలంటీర్లు అండగా నిలుస్తున్నారు. ఏ సమస్య ఉన్నా మేమున్నామంటూ భరోసానిస్తున్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందించిన వలంటీర్లు ఎందరో ఉన్నారు. వలంటీర్ల సేవలకు జిల్లా ప్రజలు సలాం కొడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా జిల్లాలో గిరిజనులకు, లబ్ధిదారులకు ఎంతో లబ్ధి చేకూరుతోంది. మైదాన ప్రాంతం కంటే ఏజెన్సీ ప్రాంత భౌగోళిక పరిస్థితులకు భిన్నంగా ఉంటాయి. గ్రామాల్లో ఆవాసాలు కూడా ఒకేచోట ఉండకుండా విసిరేసినట్టు ఆ గట్టున ఒకటి ఈ గట్టున ఒకటి ఉంటాయి. కొండలు, గుట్టలు, గెడ్డలతో నిండి ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లో వలంటీర్లు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిస్వార్థంగా సేవలందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కరోనా కష్ట కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతీ తలుపు తట్టి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని వారి ఆరోగ్యానికి భరోసా కల్పించారు. చాలా చోట్ల కరోనాతో మృతి చెందిన వారి మృతదేహాలకు స్వచ్ఛందంగా అంత్యక్రియలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. అవ్వాతాతలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ సొమ్మును ప్రతీ నెలా వేకువజామునే అందజేసి వారి కళ్లలో ఆనందం నింపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేయడంలో గ్రామ వలంటీర్లు ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

వైఎస్సార్ క్లినిక్‌లతో మెరుగైన వైద్యం

ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



క్లినిక్ ప్రారంభం అనంతరం వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు: వైఎస్సార్ క్లినిక్‌లతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలందుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి తెలిపారు. బంగారంపేట,అంతాడలలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్యం అందాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వీటిని ఏర్పాటు చేశారని చెప్పారు. రెండువేల మంది జనాభాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతీ రెండు వేల మంది జనాభాకు ఒక సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు స్థానికంగా అన్ని రకాల సేవలు అందుతాయన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల వద్ద నేరుగా సచివాలయ సిబ్బందిని ప్రభుత్వం పంపి సేవలందించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.రమేష్‌బాబు, జెడ్పీటీసీ వారా నూకరాజు,సర్పంచ్‌లు చందు, పెంటమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు జల్లి బాబులు,కన్వీనర్ బండి సుధాకర్,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి,సీనియర్ నేత సత్యనారాయణ,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి సాయం



సాయం అందజేస్తున్న బీజేపీ నాయకులు

గంగవరం: కొమరవరంలో అగ్నిబాధితుడు బాపన్న దొర కుటుంబానికి బీజేపీ నాయకులు సాయం అందించారు. మంగళవారం ఆ పార్టీ రంపచోడవరం నియోజకవర్గ కన్వీనర్ ఈకా బుల్లికొండలు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం సత్యనారాయణమ్మ ఆధ్వర్యంలో రూ రెండువేల నగదు, 25 కిలోల బియ్యం, వస్త్రాలను అందజేశారు. బీజేపీ నా యకులు బొజ్జిరెడ్డి, సూర్యచంద్రరావు, భవాని, కె.రమేష్, వెంకన్నదొర, రాజన్నదొర, శివదొర పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

చింతూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో వెంకటరత్నానికి వినతి పత్రం అందజేశారు. పొడియం లక్ష్మణ్, రాములమ్మ, త్రిమూర్తి, నాగమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

జీడిమామిడి మొక్కల పంపిణీ

రంపచోడవరం: బందపల్లి పంచాయతీ పరిధిలో 319 మంది రైతులకు మంగళవారం జీడి మామిడి మొక్కలు పంపిణీ చేశారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి,వైస్‌ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ , సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణదొర, ఎంపీటీసీ ముచ్చిక సాయిబాబా, సర్పంచ్ కారం స్వామిదొర పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న సచివాలయ విద్యుత్‌సిబ్బంది

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేటలో వీధి దీపాలకు మంగళవారం మరమ్మతులు చేశారు. సచివాలయం జూనియర్ లైన్‌మేన్ వరప్రసాద్, గణేష్, సిబ్బంది చిన్న, లోవప్రసాద్, వలంటీర్లు రాజ్‌కుమార్, సుగుణ, హరీష్ పనులు నిర్వహించారు.

పాముకాటుతో మాజీ సర్పంచ్‌కు అస్వస్థత



చికిత్స పొందుతున్న ప్రకాశరావు

వై.రామవరం: మండలంలోని పనసలపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ కడబాల ప్రకాశరావు(48) పాముకాటుకు గురయ్యారు. సోమవారం అర్ధరాత్రి ఆయన బహిర్భూమికి వెళ్లగా పచ్చగడ్డిలో ఉన్న పాము కాటేసింది. అస్వస్థతకు గురైన ఆయనను స్థానిక సీహెచ్‌సీకి కుటుంబ సభ్యులు తరలించగా వైద్యాధికారులు చికిత్స అందిస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

రాజవొమ్మంగి: స్థానిక విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపి వేయనున్నట్ట ఏపీఈపీడీసీఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

శ్రీవరి సాగుపై అవగాహన



శ్రీవరి విధానంతో వరి నాట్లు వేస్తున్న రైతులు

జి.మాడుగుల: భీరం రైతు భరోసా కేంద్రం పరిధిలో భీరం యూనిట్‌లో శ్రీవరి సాగు విధానంపై రైతులకు మంగళవారం యూనిట్ ఇన్‌చార్జి రామలింగం అవగాహన కల్పించారు. సాధారణ సాగు కంటే శ్రీవరి సాగు విధానంలో ప్రకృతి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చని ఆయన తెలిపారు. ముందుగా బీజామృతంతో నారు శుద్ధి చేసి రైతులచే నాట్లు వేయించారు. సింగర్భ పంచాయతీ ఊబలగరువులో లైన్‌షోయింగ్ పద్ధతిలో రైతులు వరినాట్లు వేశారు. ప్రకృతి వ్యవసాయ రైతు సాధికార సంస్థ ఎం.నిట్టాపుట్టు ఇన్‌చార్జి ఎం.ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఏ వసంత, భీరం యూనిట్ ఐసీఆర్‌పీఏ కె.మచ్చమ్మ, రెయిన్ ఫారెస్టు ఎలన్స్ ప్రాజెక్టు సీసీ రాజప్రకాష్,రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



ఆయిల్ పామ్ సాగుపై వివరిస్తున్న పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ప్రకాష్

అడ్డతీగల: ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ డీజీఎం ఎ.ప్రకాష్ అన్నారు.స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ ఏపీఎం మణికుమారితో కలసి ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మొక్కల పంపిణీ ఇతరత్రా సాగు అవసరాలు తీర్చడానికి పతంజలి సంస్థ ఉపాధి హామీ పథకంలో ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఏపీవో మణికుమారి మాట్లాడుతూ మొక్కలు నాటేందుకు గోతులు తవ్వకం నుంచి పెంపకంలో చేపట్టే పనుల వరకు ఉపాధి హామీ నిధుల నుంచి వేతనాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ క్లస్టర్ ఇన్‌చార్జ్ నరేష్,ఫీల్డ్ సూపర్‌వైజర్లు ఎ.నాని,సతీష్,ఉద్యాన వన సహాయకుడు భువనేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు



బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



సిరసవలసలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

కొయ్యూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి అన్నారు. చీడిపాలెం పంచాయతీలో ములకలపాడు,పోతవరం, చీడిపాలెంలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 245 గడపలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ప్రతీ కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ. మూడు లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ నత్తూరి సోమన్నదొర మురికినీటి కాలువ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంపీపీ బడుగు రమేష్,జెడ్పీటీసీ వారా నూకరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు జల్లి బాబులు,కన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి మునిలినాయుడు,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి,సీనియర్ నేత సత్యనారాయణ, ఎంపీటీసీ అప్పారావుసోషల్ మీడియా కన్వీనర్ బి.ప్రసాద్,వనంబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి

హుకుంపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పట్టం పంచాయతీ కుమ్మరిపుట్టు,సిరసవలస,కోడితల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో 302 గడపలకు వెళ్లి అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అందరికీ పథకాలు అందిస్తూ,ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడానికి ఇంటింటికీ నాయకులను పంపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఒంటుబు సామ్యూల్,మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు,జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కొండలరావు,యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు,స్థానిక సర్పచ్ కించేయి కృష్ణ,ఎంపీటీసీ మజ్జి హరి,నాయకులు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం



బొడ్లంకలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



దాలిపాడు సచివాలయం వద్ద కులధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

అడ్డతీగల: ప్రజలెదుర్కొంటున్న సమస్యలకు జగనన్న సురక్షతో పరిష్కారం లభిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. అడ్డతీగల మండలం గొండోలు సచివాలయం పరిధిలోని బొడ్లంకలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా ఇళ్ల వద్దకే అన్ని ప్రభుత్వ సేవలను అందించే విధానం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన చేయడం వల్లే ఇదంతా సాధ్యమవుతోందని చెప్పారు. గత ప్రభుత్వాల పాలనలో ఏ ఒక్క ధ్రువీకరణ పత్రం కావాలన్నా మండలకేంద్రానికి కాళ్లరిగేలా తిరిగినా పని జరిగేది కాదని తెలిపారు. అనంతరం పలువురికి వివిధ రకాల ధ్రువీకరణపత్రాలను ఎమ్మెల్యే ధనలక్ష్మి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, మండల ప్రత్యేకాధికారి జి.రాఘవన్,జేసీఎస్ మండల కన్వీనర్ నక్కా మోహన్,ఎంపీడీవో కె.బాపన్నదొర,తహసీల్దార్ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలవద్దకు పాలనే సీఎం లక్ష్యం

వై.రామవరం: ప్రజలవద్దకు మెరుగైన పాలన అందించడమే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహనరెడ్డి లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని దాలిపాడు సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వపాలన విజయవంతంగా సాగుతోందని చెప్పారు. ఏళ్ల తరబడి పరిష్కారంకాని సమస్యలు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కారమవుతున్నాయన్నారు. అనంతరం 207 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ కర్ర వెంకాయమ్మ, తహసీల్దార్ శ్రీనివాసరావు, డీటీ కె.సుధాకరరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ మధుసూధనరాజు, ఏపీవో ప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మామిడి అప్పారావు, జిల్లా కార్యదర్శి గుడ్ల త్రిమూర్తులు, నాయకులు మంచినీళ్ళ నారాయణరావు, బచ్చలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎటపాక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదలకు మేలు జరుగుతోందని తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. గుండాల సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారికి సత్వరమే సర్టిఫికెట్లు అందించేందుకు జగనన్న సురక్ష ఎంతో దోహదపడుతుందన్నారు. చోడవరం సచివాలయంలో జరిగిన మరో కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారిని విజయలక్ష్మి అర్హులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ కాక కామేశ్వరి,సర్పంచ్‌లు గుండి సీతాలక్ష్మి,బుద్దా ఆదినారాయణ,నాగమణి,ఉపసర్పంచ్ తోట శశికుమార్,దామెర్ల రేవతి,నర్సింహారావు,ఎలమోల రమేష్ పాల్గొన్నారు.

చింతూరు: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని ఏజీకొడేరు సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి అన్నారు. ఏజీకొడేరులో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నాయన్నారు. తహసీల్దార్ కారం సుబ్బారావు మాట్లాడుతూ 146 సర్టిఫికెట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు జల్లి లావణ్య, కార్యదర్శి జగదీవన్ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: జగనన్న సురక్షతో ఎంతో మేలు జరుగుతోందని ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ తెలిపారు. గుంటసీమ,గుంటగన్నెల పంచాయతీల్లో తహ సీల్దార్ నాగమ్మ,ఎంపీడీవో ఉషారాణి ఆధ్వర్యంలో వేర్వేరుగా మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ,జెడ్పీటీసీలు మాట్లాడుతూ ప్రజలవద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రికి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం పలు ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు,లలిత,సర్పంచ్ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల మహిళ అధ్యక్షురాలు శాంతి, గ్రామసచివాయ కన్వీనర్ గణపతి, నాయకులు బాక సింహాచలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంపీపీ బొండా వరహాలమ్మ, వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు తెలిపారు. మండలంలోని సీతగుంట,బొండాపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సీతగుంటలో 550 మందికి, బొండాపల్లిలో 420 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీటీడీవో పూర్ణయ్య,తహసీల్దార్ శెట్టి కృష్ణారావు, సర్పంచ్‌లు పలాసి మాధవరావు,మత్స్యరాజు,మాజీ జెడ్పీటీసీ కొంటా సూర్యనారాయణ మండల స్థాయి అధికారులు రాజేశ్వరి,కళావతి,ఏవో శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు రూడ లక్ష్మణరావు, కర్యాపురాజు, అజయ్‌కుమార్, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్టు మండల ప్రత్యేక అధికారి, డీపీఆర్వో గోవిందరాజులు, ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దార్ కె.అప్పలస్వామి తెలిపారు. మండలంలో పాలమామిడి, వంజరి-2(వేర్లమామిడి)సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. పాలమామిడి సచివాలయం, వంజరి-2 సచివాలయం పరిధిలో 1,267 ధ్రువీకరణ పత్రాలను వారు పంపిణీ చేశారు. పాలమామిడి సచివాలయంలో వైద్యశిబిరం,మొబైల్ ఆధార్ కేంద్రం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఎల్.కళ్యాణం, వైఎస్సార్‌సీపీమండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండం నాయుడు,పీహెచ్‌సీ వైద్యాధికారి శశికాంత్, సీడీపీవో సువర్ణమ్మ పాల్గొన్నారు.



పెదబయలు సీతగుంటలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వరహాలమ్మ

రంపచోడవరం: ప్రభుత్వ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి తెలిపారు. రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడారు. వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ ,మండల ప్రత్యేక అధికారి బి.ఎస్.శాస్త్రి, రంపచోడవరం మండల సచివాలయ కోర్డినేటర్ పండా రామకృష్ణ, వార్డు సభ్యులు కె.వెంకట రావు, మార్కెట్ చైర్మన్ పి.కాంతం తహసీల్దార్ పి.వి.వి.యస్.జె కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎస్.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 249 కుల ధ్రువీకరణ పత్రాలు , 322-ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

కూనవరం: ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ పాయం రంగమ్మ అన్నారు. చినార్కూరు సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.అనసూయ, సర్పంచ్ సున్నం అభిరామ్, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, వీఆర్వో ధర్మరాజు, కార్యదర్శి శివమణి కంఠ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ఆనందరావు

వై.రామవరం: మండలంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కడబాల ఆనందరావు కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడబాల ఆనందరావు అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని పలుగ్రామాల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలకు అవసరమైన రోడ్ల వివరాలు తెలియజేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖల ప్రగతిని ఆయా శాఖల అధికారులు తెలియజేశారు. వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీలు వీరమళ్ళ సుబ్బలక్ష్మి, వెలుగూరి ప్రసాదరెడ్డి, సాదాల లక్ష్మి, కరక వెంకటరమణ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.